క్లుప్తంగా...

గుండెను పరిరక్షించుకోవాలి



గుండె పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ శివారెడ్డి

మణికొండ: మారిన ఆహార అలవాట్లు, తీసుకుంటున్న ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల అనేక మందికి గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లు, పక్షవాతం వస్తున్నాయని, అలాంటి వారు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సలహాలను పాటించాలని కోకాపేట కౌన్సిలర్ జి.శివారెడ్డి అన్నారు. ఆదివారం కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో శ్రావణి మొబైల్ హార్ట్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తంలో కొవ్వు శాతం పెరిగిపోవటంతో రక్త ప్రసరణ సరిగా జరగక పోవటంతో గుండె పోట్లు వస్తున్నాయన్నారు. అలాంటి వారు మంచి ఆహారాన్ని తీసుకోవటంతో పాటు వాకింగ్, జాగింగ్‌లు చేయాలన్నారు. ఎల్‌పిహెచ్‌ఎస్ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్, డాక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానవాటిక పనుల పరిశీలన

బండ్లగూడ: అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సక్రమంగా నిర్వహించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో జరుగుతున్న శ్మశానవాటిక పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్మశానవాటికలను అధునాతన పద్ధతిలో ఆధునీకరిస్తామన్నారు. బెంచీలు, స్థానాల గదులు, విశ్రాంత గదులు, పచ్చదనం, పరిశుభ్రత, ప్రహరీ, తాగునీరు తదితర సదుపాయాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు దశరథ్ పాల్గొన్నారు.

18న 'మనూ'లో ఎగ్జిబిషన్-కమ్-సేల్

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ధనక్ బజార్-ఎగ్జిబిషన్-కమ్ సేల్ ను ఈనెల 18వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు 'మనూ' లేడీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఎం వనజ ఆదివారం తెలిపారు. ఉర్దూ విశ్వవిద్యాలయం లేడీస్ అసోసియేసన్, ది సఫా ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో 18న ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉర్దూ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో అందరికీ అందుబాటులో ఉండేలా నిర్వహిస్తామని వివరించారు.

కాముని చెరువుకు కొత్త సొబగులు !

- చకా చకా బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు
- సిద్దిపేట తరహాలో బతుకమ్మ బొమ్మల ఏర్పాటు

శంషాబాద్: కాముని చెరువు కొత్త సొబగులద్దుకుంటోంది. సద్దుల బతుకమ్మ నాటికి సర్వాంగ సుందరంగా బతుకమ్మలను స్వాగతం పలికేందుకు సిద్ధమవుతోంది. బతుకమ్మలు వేయడానికి ఓ వైపు ఘాట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతుండగా, మరోవైపు మహిళలకు స్వాగతం పలికేందుకు బతుకమ్మ బొమ్మలతో ప్రత్యేక ఆర్షణగా బొమ్మలు కొలువుదీరాయి.



కాముని చెరువు వద్ద జరుగుతున్న బతుకమ్మ ఘాట్ పనులు

ఇప్పుడిప్పుడే..

నిజాం కాలం నాటి చరిత్ర కలిగిన కాముని చెరువుపై మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, స్థానిక కౌన్సిలర్ విజయలక్ష్మి ప్రత్యేక శ్రద్ధతో ఇటీవలే రూ. 30 లక్షల మున్సిపాలిటీ నిధులతో సీసీ రోడ్డును వేయించారు. దీంతో దశాబ్దాలుగా మట్టి రోడ్డుతో పాటు మురుగుకాల్వలతో అస్తవ్యస్తంగా ఉన్న రహదారి కొత్త రూపు దాల్చింది. చెరువు పరిసరాలు కూడా శుభ్రం చేశారు. రోడ్డు ఏర్పాటు తర్వాత వినాయక నిమజ్జన కార్యక్రమంలో కూడా ఎలాంటి అసౌకర్యాలు లేకండా ప్రశాంతంగా జరిగింది.



బతుకమ్మలతో కొలువుదీరిన విగ్రహాలు

బతుకమ్మ ఘాట్ ఏర్పాటు..

చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఏళ్లుగా మహిళలు వస్తున్నప్పటికీ చెరువు వద్ద అస్తవ్యస్తంగా ఉండటంతో పాటు ప్రమాదకరంగా ఉండటంతో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ ప్రత్యేక శ్రద్ధతో మున్సిపల్ నిధులతో బతుకమ్మ ఘాట్ పనులను ఎన్నికల కోడ్‌కు ముందు ప్రారంభించారు. మరో నాలుగురోజుల్లో సద్దుల బతుకమ్మ నాటికి మహిళలు ఘాట్ నుంచి బతుకమ్మలను నీటిలో జారవిడిలా ఏర్పాట్లు చేస్తున్నాం.

సొంత నిధులతో బొమ్మలు

సిద్దిపేట చెరువు వద్ద ఉన్న బతుకమ్మ బొమ్మల తరహాలోనే కాముని చెరువు వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ తన సొంత డబ్బులతో ఇక్కడ బొమ్మలను ఏర్పాటు చేయిస్తున్నారు. ఇప్పటికే విగ్రహాలు కొలువుదీరాయి. మరోరెండు మూడు రోజుల్లో మరింత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే పనులు చక చకా సాగుతున్నాయి.

మహిళల సౌకర్యం కోసం..



సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలిగా ఉన్న నాటి నుంచి బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నాం. కానీ కాముని చెరువు వద్ద ఉండే అసౌకర్యంతో ఇబ్బంది పడే వాళ్లం. దానిని దృష్టిలో ఉంచుకుని కాముని చెరువు వద్ద బతుకమ్మ ఘాట్‌ను నిర్మించాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నా. దానికి తోడు సొంత డబ్బులతో ప్రత్యేక ఆకర్షణ ఉండేలా బొమ్మలను కూడా ఏర్పాటు చేశాం. చెరువును మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

\- సుష్మ, శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'



బండ్లగూడ: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, ఏ-బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్‌కుమార్‌లు అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బుడగ జంగం సంఘానికి చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హైదర్షాకోట్‌లో పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రహించారన్నారు. అందుకే పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో విష్ణు, కె.బాల్‌రాజ్, మక్బూల్, ఈదమ్మగారి కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణారెడ్డి

అన్ని వర్గాలను ఆదుకునేలా మేనిఫెస్టో

బీఆర్ఎస్ నేతలు వెంకటేష్‌గౌడ్, చంద్రారెడ్డి

శంషాబాద్: అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో రూపుదిద్దుకుందని బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో ఆదివారం నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డి.వెంకటేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కె.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే వ్యక్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్ మరోమారు అద్భుతమైన మేనిఫెస్టోను ప్రజల ముందు ఉంచారన్నారు. చెప్పిన హామీలను నెరవేర్చే సత్తా ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలోని తెల్లకార్డు గల ప్రజలందరికీ జీవిత బీమా కల్పించే పథకం ఎంతో గొప్పదన్నారు. ఎన్నో కుటుంబాలకు ఇది ఆసరాగా మారుతోందన్నారు. ఏటా పెన్షన్లను పెంచడంతో పాటు రైతుబంధు పథకాన్ని కూడా పెంచేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. ప్రతి ఇంటా సన్నబియ్యం పథకం పేద, మధ్యతరగతి ప్రజలకు కొంత ఆర్థికభారం తగ్గుతుందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోతాయన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి



కొత్తగా విధుల్లో చేరిన జేఎల్‌ఎంలకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఈ రత్నాకర్ రావు

రాజేంద్రనగర్: కొత్తగా ఉద్యోగంలో చేరిన జూనియర్ లైన్‌మెన్లు విధి నిర్వహణలో బాధ్యతగా పని చేయాలని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజనల్ ఇంజినీర్ పి.రత్నాకర్ రావు సూచించారు. ఇటీవల భర్తీ చేసిన జూనియర్ లైన్‌మెన్లలో 17 మందిని రాజేంద్రనగర్ డివిజన్‌కు కేటాయించారు.డివిజన్ విద్యుత్ 1104 యూనియన్ అధ్యక్షుడు శ్రీహరి రావు, ప్రధాన కార్యదర్శి అజీమ్‌ల ఆధ్వర్యంలో రత్నాకర్ రావును నూతనంగా భర్తీ అయిన జేఎల్‌ఎంలు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి ఆయన నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు సత్యనారాయణ, ఈశ్వర ప్రసాద్, శ్రీనివాస్, డివిజన్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (టెక్నికల్) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లేఖ రాసి మహిళ అదృశ్యం



సారా ఫాతిమా

అత్తాపూర్: ముంబై వెళ్తున్నానని ఇంట్లో లేఖ రాసి బయటికి వెళ్లిన మహిళ కనిపించకుండా పోయిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి, ఎస్సై మహ్మద్ ఆర్షద్ అలీ తెలిపిన వివరాల ప్రకారం... ఎంఎం పహాడీ మహ్మద్ అలీ దర్గా ప్రాంతానికి చెందిన సారా ఫాతిమా (28), మహ్మద్ ముంతాజ్ అలీ దంపతులు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. కాగా ఈ నెల 12న మధ్యాహ్నం 2 గంటల సమయంలో సారా ఫాతిమా ముంబైకు వెళ్తున్నానని ఇంట్లో లేటర్ రాసి పెట్టి బయటికి వెళ్లి ఆచూకీ లేకుండాపోయింది. దీంతో ఆందోళన చెందిన భర్త ముంతాజ్ అలీ స్థానికంగాను, స్నేహితులు, బంధువుల వద్ద, ఫోన్‌లో సంప్రదించినా.. ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సారా ఫాతిమా గతంలో ఇదే మాదిరిగా రెండుసార్లు ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎంజీఐటీలో ముగిసిన ఏకలవ్య క్రీడలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్

మణికొండ: గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాలలో మూడు రోజులుగా కొనసాగుతున్న ఏకలవ్య-2023 అంతర్ కళాశాలల క్రీడోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ, చదువులతో పాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు శారీరక ధృఢత్వంతో పాటు గెలుపోటముల వల్ల మానసిక ధృడత్వం కూడా అలవడుతుందన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. పురుషుల విభాగం వాలీబాల్‌లో బీవీఆర్‌ఐటీ ప్రథమ, వీజేఐటీ ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. బాస్కెట్ బాల్ క్రీడలో వీఎన్‌ఆర్ వీజేఐటీ ప్రథమ స్థానంలో నిలువగా జేఎన్‌టీయూ ద్వితీయ స్థానంలో నిలిచాయి. మహిళల వాలీబాల్ పోటీలలో వీఎన్‌ఆర్ వీజేఐటీ ప్రథమ, కేఎంఐటీ ద్వితీయ స్థానాలు సాధించాయి. బాస్కెట్‌బాల్‌లో వీఎన్‌ఆర్ వీజేఐటీ ప్రథమ, సీవీఆర్‌హెచ్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. త్రోబాల్‌లో నారాయణమ్మ ప్రథమ, సీవీఆర్‌హెచ్ కళాశాల ద్వితీయ స్థానం సాధించాయి. కార్యక్రమంలో ఆర్గనైజర్ డాక్టర్ బర్నబాస్, క్రీడా ఇన్‌ఛార్జి డాక్టర్ బి.యాదయ్యతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



ఒక్కేసి పువ్వేసి చందమామ



మణికొండ ఎంజీ పార్కులో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులు

కనుల పండువగా బతుకమ్మ సంబురాలు

రాజేంద్రనగర్ జోన్ బృందం: రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో బతుకమ్మ సంబురాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఆదివారం జరిగిన ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, కోలాటం ఆడారు. ఆ తర్వాత కొలనుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు



నార్సింగిలో.. పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి



మణికొండ పంచవటి కాలనీలోని టీవీఎస్ లేక్ వ్యూలో..



నార్సింగిలో.. పాల్గొన్న కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్



అభ్యుదయనగర్‌లో .. పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



పుప్పాలగూడ గోల్డెన్ ఓరియో గేటెడ్ కమ్యూనిటీలో..



ధాత్రి హుడా లేఅవుట్‌లో ...

100 రోజుల టీఎస్ఆర్టీసీ పండుగ ఆరంభం



సంబరాల పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఎం ఎం మురళీధర్‌రెడ్డి

రాయదుర్గం: పర్వదినాలను పురస్కరించుకొని 100 రోజుల టీఎస్ఆర్టీసీ పండుగను ఆరంభించినట్లు గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు, అధికారులతో కలిసి ఆయన ఆదివారం పండుగ సంబరాల పతాకాన్ని ఆవిష్కరించి సంబరాలపై వారికి వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పర్వదినాలు వరుసగా 100 రోజులలో ఉన్నాయని, ఈ సందర్భంగా సకాలంలో ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చే బాధ్యత మనదేనన్నారు. హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ప్రశాంత్, సూపరింటెండెంట్ హెచ్ లక్ష్మీబాయి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
GW.O.P.NO.80 OF 2023

Between:
Sri. Lankala Vijaya bhaskar Reddy and another ..Petitioners
AND
The Collector RangaReddy District and others
To
All Concerned ...Respondents

NOTICE

Please take Notice that, Lankala Vijaya bhasker and Smt. Lankala Mamatha have filed the above GW. OP. 80 of 2023 on the file of the Hon'ble Principal District Judge, Ranga Reddy District at L.B. Nagar to appoint them as Guardian of Kumari Lankala Bhavyasri and permission to sell the open Plot No.4773 admeasuring 200 Sq.yds or equivalent to 166.6 Sq.mts, in Sy. No. 15/P, 16, 21, 22/P Green City Avenues Pvt. Ltd., situated at Madhanpally Village, Shamshabad Mandal, Ranga Reddy District under grampanchayat of Madhanpally village, Telangana and the Hon'ble Court was pleased to Order Notice. As such if anybody any objections please attend the Hon'ble Court with relevant documents on 30-10-2023 at 10.30 A.M. Otherwise the matter will be decided on merits. Hence the Notice.

SCHEDULE OF PROPERTY


All that the open Plot No.4773 admeasuring 200 Sq.yds or equivalent to 166.6 Sq.mts in Sy. No. 15/P, 16, 21, 22/P Green City Avenues Pvt. Ltd., situated at Madhanpally Village, Shamshabad Mandal, Ranga Reddy District under Grampanchayat of Madhanpally village, Telangana. Bounded by North: Plot No 4772 South Plot No:4774 East: Plot No:4780 West: 60 ft wide Road

[BY ORDER OF THE COURT]
Sd/- [B.Raghavendra, Advocate] H.No.1-1/10/ 6/3, Brundavan Township Old P.S. Road, Shamshabad, RangaReddy District.] Cell.9948886002

సెంట్రింగ్ కార్మికులకు మజ్లిస్ అండ

గోల్కొండ: సెంట్రింగ్ కార్మికులకు మజ్లిస్ పార్టీ అండదండలు సంపూర్ణంగా ఉంటాయని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. నవభారత్ అసోసియేషన్, కార్వాన్ సెంట్రింగ్ అసోసియేషన్ వారు కార్వాన్ బంజావాడిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కౌసర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సెంట్రింగ్ కార్మికుల జీవితం ఎన్నో ప్రమాదాలతో కూడుకుందన్నారు. అనుక్షణం అభద్రత భావంతో సెంట్రింగ్ కార్మికులు పని చేస్తారని ఆయన అన్నారు. భవన నిర్మాణంలో సెంట్రింగ్ కార్మికుల పాత్ర ప్రధానమైనదని ఆయన అన్నారు. అయితే వీరికి పనికి తగ్గ ప్రతిఫలం దొరకడం లేదని ఆయన అన్నారు. సెంట్రింగ్ కార్మికులు సంఘటితంగా ఉండి శ్రమకు తగ్గ వేతనాల కోసం పోరాటం చేయాలని తాను ముందుండి వీరందరికీ అండగా ఉంటానని ఆయన అన్నారు. బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి జీవన్‌సింగ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల భాస్కర్, కోడూరి శ్రీధర్‌సాగర్ తదితరులున్నారు.

పుస్తకావిష్కరణ



గన్‌ఫౌండ్రీ: విశ్వనాథ వేయ్యిపడగల నవలలోని ధర్మదృష్టిని రచయిత్రి అద్భుతంగా ఆవిష్కరించారని తెలుగు విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ కె.యాదగిరి అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి ఎస్.విజ్ఞలత రచించిన వేయ్యిపడగలు- ధర్మదృష్టి పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధర్మ మార్గంలో నడుస్తున్న నేటి సమాజానికి విశ్వనాథ రచనలు కనువిప్పు కలిగిస్తాయన్నారు. కవయిత్రి తాటికొండ కళ నిర్వహణలో సాగిన కవి సమ్మేళనం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ బిక్కి కృష్ణ, సాహితీవేత్త ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, విమల సాహితీ సమితి అధ్యక్షులు విద్యాధరరావు పాల్గొన్నారు.

వైభవంగా దేవీనవరాత్రులు ప్రారంభం



రాజేంద్రనగర్ జోన్ బృందం: రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారు దుర్గామాత, బ్రహ్మిదేవి, బాలాత్రిపుర సుందరిదేవి తదితర అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష అభిషేకం, అలంకరణ, మంగళహారతి, సామూహిక సహస్ర కుంకుమార్చనలు, మహా మంగళ హారతి, ప్రసాద వితరణ, లలితా సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హైదర్షాకోట్ విజయ గణపతి గుడిలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

- నవరాత్రుల సందర్భంగా రాజేంద్రనగర్, బుద్వేల్, శివరాంపల్లి, ఎర్రబోడ ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఆదివారం కావడంతో దేవాలయాలతో పాటు మండపాలు భక్తులతో కిక్కిరిశాయి.



శృంగేరి మఠంలో కుంకుమార్చనలో మహిళలు



బుద్వేల్‌లోని అమ్మవారి పూజల్లో పాల్గొన్న స్థానికులు



గండిపేట గండమ్మ గుడిలో.. నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ తదితరులు



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు